# సెరిబ్రల్ సినేమియా

ముళ్ళపూడి వెంకటరమణ

"స్పాట్ బిరిన్ షాట్ అన్నాడండి. విచ్చు రూపాయట మనక వెన్నెట్లో రోడ్డుమీద మెరిసిందట. తల దుడికీ ఎడమకీ 'పాన్' చేశాడట. లాంగ్ షాట్‌లో స్తబ్ధంగాఉన్న ప్రకృతి వణికే చేతుల్తో ముందుకు వంగాడట...". అన్నాడు శంకరం.

అభివర్ణన వింటున్న ఇంటాయన విశ్వనాథంగారు విరగబడి నవ్వాడు. "వణికే చేతుల్తో వంగడం ఏమిటోయ్" అన్నాడు.

"మీ రిలా హేళనచెయ్యడం భావ్యం కాదండి. జ్వరంతో ఉన్నాడు కాబట్టి, మీకు వైద్యం తెలుసుకాబట్టి మందేమన్నా ఇస్తారని మీకు మనవిచేశాను" అన్నాడు శంకరం తాపీగా.

"పాయింటే అనుకో కాని, నాకూ మనసు బాధగా ఉంది. అద్దేమన్నా ఇస్తాడేమోనని చాలా రోజుల్నించి చూస్తున్నాను."

"ఇప్పుడు అద్దె అడిగితే ఏ సేం చెప్ప వండి. అతనికి ఒంటిమీద స్పృహ లేదాయె. అలా కలవరిస్తున్నాడాయె.

"అది కూడా పాయింటే. అయినా మందివ్వడానికి, బోర్డు కట్టినా నేను వైద్యం చెయ్యటం లేదండి. అయినా కాపోయినా సెరిబ్రల్ సినేమియాకి మందులేదు. ఈ కేసులు నాకేం కొత్తకాదు. ఈ గదిలో అద్దెకున్న 'సినీమానియా'లలో ఇతను నాలుగోవాడు. రేపు జ్వరం తగ్గగానే గది కాళీచేసి వెళ్లమనండి. అద్దె కట్టక్కర్లేదు" అంటూ విశ్వనాథంగారు లోపలికి వెళ్లిపోయాడు.

"ఏమండోయ్‌మాట." అన్నాడు శంకరం.

"ఏమండి?"

"ఇతను మీయింట్లో ఎన్నాళ్ళనించి అద్దెకుంటున్నాడు?"

"నాలుగునెలలు. రెణ్ణెల్లు అద్దె బకాయి."

"మా కర్మ్మ పాయింటే అయితే ఇంకో పాయింటుకూడా వినండి. ఇతను నాకు మావయ్యకొడుకేమీ కాడు. ప్రాణమిత్రుడూ కాడు. ఒకరోజు పరిచయం అంతే." అన్నాడు శంకరం.

"అయితే ఏమంటారు?"

"ఏంలేదు. అంతే." అంటూ గదిలో గ్లాసుతీసుకుని కాఫీ తేవడానికి వెళ్ళిపోయాడు శంకరం.

"పాయింటేస్మే" అనుకున్నాడు ఇంటాయన విశ్వనాథంగారు పాలోచనగా.

*　　*　　*

శంకరం కాఫీపట్టుకు తిరిగివచ్చేసరికి, గదిలో ఆనందరావు లేడు.

ఇంటాయన ముసిముసినవ్వులు నవ్వుతూ నించున్నాడు.

"ఇప్పుడే రెండునిముషాలైందండి వెళ్లి" అన్నాడాయన.

"ఎలావెళ్లాడు జ్వరంతో" అన్నాడు శంకరం విస్తుపోయి.

"ఎలా వెళ్లాడు? డిస్టెంట్ లాంగ్ షాట్‌లో కాబోలు"

శంకరం మొహం ముడుచుకున్నాడు.

"అతనిగురించి మీరు నాతో పరాచికాలాడటం బాగుండలేదండి. జ్వరంతో తూలుతూవస్తుంటే చూచి, ఇక్కడ దిగబెట్టడానికి వచ్చాను అంతే." అన్నాడు శంకరం.

"జ్వరం ఎక్కువుందండి! అతన్ని పీకింపేది. సినేరియాటిస్. అంటే సెరిబ్రల్ సినేమియాలో ఒకరకం జబ్బు. ఊహు సినేరియోలు రాసెయ్యాలని ఉబలాటం అన్నమాట. సాయంత్రమే పెద్ద 'చాన్సు' తప్పిపోయి షాక్ తిన్నాట్ట. అదీసంగతి. అందుకని, నేను కాస్త కాఫీపట్టించి, కాసిని ఆకలు తినిపించాను. ఝూంమని లేచి, మళ్లీ వేటకెళ్ళిపోయాడు".

"రాత్రిపూటా!"

"లేడికి లేచిందే పరుగు కోలుకుంటాడని నేను కాస్త ఆశపెట్టాను. నాకు తెలిసిన ఒక సినిమా ఆయనకి రికమెండేషన్ రాసిచ్చాను. ఆ ఉత్తరం పట్టుకు ఝూంమని వెళ్లాడు."

"మీరు చాలామంచివారండి" అన్నాడు శంకరం.

"పాయింటే...ఎటొచ్చీ మనమందరం మర్చిపోతాం ఆ సంగతి. ఆంజనేయుడు వంటివాళ్లం" అన్నాడు ఇంటాయన.

ఆనందరావు హుషారుమీద ఎక్కి సరాసరి స్టూడియో గేటుదాకా మూడు మైళ్లూ నిరాఘాటంగా వెళ్ళిపోయాడు. అక్కడ ఠాప్‌మని ఆగిపోయాడు.

కబంధ హస్తంవంటిది అడ్డుపడింది. ఉత్తరక్షణంలో గూర్ఖావాడి కఠినవచనం కనబడింది. గర్జించింది.

"క్లోజప్ కట్" అనుకున్నాడు ఆనందరావు; క్షణంలో సగంలో ఆ సన్నివేశానికి సినేరియో ఊహిస్తూ.


తన హుషారు, ఆశలూ సర్వం కట్ అయిపోతాయి.


జేబులో ఉత్తరంతీసి చూపించి, తెలుగు భాషలో సంగతి అంతా చెప్పి, 'హై' అన్నాడు చివర.

ఆనందరావు భాషావైదుష్యానికి గూర్ఖా ముగ్ధుడు కాలేదు; సరిగదా వాడి భాషలో ఆజ్ఞవంటి పాడి ముక్కలు రెండన్నాడు. అంతలోనే కారొకటి ఎక్కణ్నించో వచ్చింది. 'హారన్' అంటూ పక్కకి నెట్టి గేటుతీసి సలాంకొట్టాడు. కారులోని తార ఆనందరావుని చూచీ చూడనట్టుగా చూసి, నవ్వీనవ్వనట్టుగా నవ్వుకుంది. కారు వెళ్ళిపోయింది. ఆనందరావు పేక మేడ కూలిపోయింది. అతను తొడుక్కున్న ఆశల బాకా పగిలి, చిరిగిపోయింది. తాను వ్రాయబోయే కథతో ఎవరో తియ్యబోయే చిత్రంలో ఆ తారే హీరోయిన్ కావాలని కోరుకుంటున్నాడు. పదిరోజులు ఆవిడ ఇంటిచుట్టూ తిరిగి, ఒకరోజు ఎలాగో దర్శనం సంపాదించి ఆముక్క ఆవిడతోనే చెప్పి వచ్చాడు.

నవ్వింది.

'చాలా అందంగా' అనుకున్నాడు ఆనందరావు. పూర్వాశ్రమంలో చదివిన సినిమాపత్రికల విజ్ఞానం జ్ఞాపకం వచ్చింది. కాఫీయా టీయా ఓవల్టీనా హార్లిక్సా అని అడుగుతుందని అనుకుంటూ, యేం జవాబి





మైలాపూర్, కపాలేశ్వరస్వామికోవెలవద్ద కోనేరు

ఫొటో: పి. ఆర్. కె. ప్రసాద్—మద్రాసు.

## ★ సెరిబ్రల్ సినేమియా ★

వ్వాలో ఆలోచించుకుంటూ ఉండగా 'వస్తా పనుంది' అని లేచి వెళ్ళిపోయింది.

"మరే. కొరుమరీ. పాపం" అనుకున్నాడు ఆనందరావు.

ఇవాళ తనని మాచి పలకరించనే లేదు. పైగా! ఆవిడయెదట పరాభవం జరిగిపోయింది. నాకొసికి బయల్దేరిన నక్క అనుకుంటుంది కొబోలు. కథ, సినేరియోలు, పాటలు రాయడంలో, తనకున్న ప్రతిభ, నటనలో డైరెక్షన్‌లో తన సామర్థ్యం గురించి తనకున్న ఆత్మవిశ్వాసం సంగతి ఆవిడకి పిసరంతకూడా తెలియదుగదా!

ఆనందరావుకి ఏడుపొచ్చింది. గుర్ఖావాడి మీద, గేటుమీద, కారుమీద, అందులో వారమీద, ప్రతిభకన్న డబ్బుకి ప్రాధాన్యమిచ్చే ఈ ప్రపంచంమీద భారీయెత్తున కోపం వచ్చింది. ఇందరి నిర్లక్ష్యానికి, నిర్దయకూ గురి అయిన ఆనందరావు అనే భావి 'ఫలానా' మీద జాలి కలిగింది. తక్షణం ఓ సేరియో ఊహించాడు.

"క్రేన్ షాట్. స్టూడియో గేటు అవతల కళ్ళకు గంతలు కట్టుకున్న నటీనటులూ, డైరెక్టర్లూ, ప్రొడ్యూసర్లూ, పనికిరాని వాళ్ళు, అడ్డమైన వాళ్ళూ తిరుగుతూ ఉంటారు. గేటు ఇవతల సిద్ధహస్తుడు, ప్రస్తుతానికి మసిపూసిన మాణిక్యం అయిన ఆనందం నిలబడివుంటాడు. గుర్ఖా వాడు గెంటివేస్తూ వుంటాడు. ఆనందరావు తల వంచుకుని నెమ్మదిగా అడుగులు వేస్తూ పోతాడు. కట్...లాంగ్‌షాట్‌లో ఆనందరావు...తలచుట్టూ విష్ణుచక్రం క్రమంగా ఫేడౌట్."

బ్రహ్మాండంగా ఉంటుం దనుకున్నాడు ఆనందరావు. అనుకుని, గిరుక్కున వెనక్కి తిరిగి గబగబ, సంగు చివరకి వెళ్ళి కాఫీహోటల్లో మూల కూర్చున్నాడు... నీరసంగా.

సర్వరు పలకరించాడు.

పరాభవాన్ని నెమరువేస్తున్న ఆనందం 'హు' అన్నాడు.

హు అంటే ఏమిటో సర్వరేశ్వరరావుకి బోధపడలేదు. ఆ సంగతే చెప్పాడు.

'కాఫీ' అన్నాడు ఆనందం మేలుకుని. మళ్లా వెంటనే వాలిపోయాడు బల్లమీదకి మత్తుగా.

మత్తుగానే ఇంకో ఆలోచిస్తున్నాడు ఆనందరావు ....

...ఇవాళ స్టుడియో గేటుదగ్గర పరాభవంపొందిన ఆనందరావు ఒకానొకరోజున సుప్రసిద్ధ ఫలానా అవుతాడు. ఈనాడు తనని గుర్తించని తారఆనాడు హీరోయిన్‌గా బుక్ అవుతుంది.

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్లు సర్ర్ సార్" అంటుంది సెట్ మీదకొచ్చాక.

డైరెక్టరు ఆనందరావు మందహాసం చేస్తాడు.

"195 డాష్ సంవత్సరం, ఫలానా నెల ఇనో తేదీన ముసురుగా ఉన్నవేళ మీరు కారులో స్టుడియోకి వెళ్తూ వుండగా గేటులో మాసినబట్టలు వేసుకున్న ఒక ఆసామిని గూర్ఖా పొమ్మని దబాయిస్తు

# ★ సెరిబ్రల్ సినిమియా ★

న్నాడు. ఆనాటి అవమానితుణ్ణి మీరు చూసీ చూడనట్టు చూసి, నవ్వీ నవ్వనట్టు..."

"కాఫీ తాపడుసార్" అన్నాడు సర్వరుడు.

ఆనందం అదిరిపడి చేయి కొని ఇకిలించాడు...

కాఫీ చల్లారుస్తున్నాడు ఆనందరావు...

...కాఫీ చల్లారుస్తున్నాడు సుప్రసిద్ధ సినీహీరో 'ఆనంద్'

"ఏమిటి ఆలోచిస్తున్నారు?" అన్నాడు పెద్ద ప్రొడ్యూసరు.

"కాలచక్రం....198 దాక్ సంవత్సరంలో డాక్ సెల ఫూనాలేదీన ఇన్ని గంటలకు సినేరియోదస్త్రం చేతబట్టుకొని, ఒక స్టుడియో గేటులో నిలిచి పరాభవంపొందిన ఆనందరావు...ఈనాడు...నాక్నా..."

"మురువా అప్పసే అంసవా" అంటూ లేచాడు ఆనందం పక్కకుర్చీలో కూర్చున్న ఎవడో.

ఆనందరావు మేలుసంటున్నాడు-కొజాలని రచయితగా, దర్శకుడుగా, కెమెరామన్‌గా, ఎవడుపడితే వాడుగా.

బయట వాన పడుతోంది. ముసురు పట్టింది. ఆనందరావు కాఫీ గడగడతాగేసి సిగరెట్టు ముట్టించాడు.

కొందలుచుకున్న హీరో ఎవరో, కాఫీ తాగి పోతూపోతూ ఆనందాన్ని చూసి సలాం కొట్టిపోయాడు.

"ప్రమాదో ధీమతామపి" అనుకున్నాడు ఆనందం. చఫ్ నోరుముయ్ అని వెంటనే అనుకున్నాడు. అతను తనకి పొరపాటున సలాం కొట్టలేదు. ఏ డైరెక్టరుతోనో, ప్రొడ్యూసరుతోనో చూసివుండాలి. తనంటే పడిచచ్చే వరహాలు లేడూ?

ఎందుకు లేడు? బోలెడున్నాడు. లావుగా అరఘుగుల రెండుఅంగుళాల ఎత్తున...

అంత వరహాలూ, లోపలికొచ్చాడు కొవ్వుటంటూ., దండంబాబూ అన్నాడు.

సినిమావాళ్ళంతా ఆనందం చెబితే వింటారని వరహాలు నమ్మకం. వరహాలు దగ్గరున్న పుడు ఆనందానికి అదే నమ్మకం.

రావోయ్ వరహాలూ అన్నాడు ఆనందం. వరహాలు వచ్చాడు.

"నూటింగు కెల్డారా బాబూ? ఇయ్యాల కైలం నూటింగంట" అన్నాడు.

"మరే వెళ్ళాలోయ్. ఇవాళ నా సినేరియోని ఓప్రొడ్యూసరు చూస్తానన్నాడు. తీరక చేసుకు వస్తానన్నాను" అన్నాడు ఆనందరావు హుందాగా.

"మరింకేటి. ఎల్లారి సెగండి. నాకియ్యాల ఎలాగేనా రాడీయేసం ఇప్పించాల"

"నీ దగ్గిర డబ్బెంతుంది. చెప్పు ఆ గూర్ఖా వాడికి కొత్త పారెయ్యాలి. పిల్లలవాడు వాలుగుసార్లడిగాడు" అన్నాడు ఆనందం గుబుక్కున.

"ఏంలేదుబాబూ. మా సిట్టి ఇంకా పంపలేదు. లేడబ్బు లుంటే ఈడికి నడిసాచ్చా" అన్నాడు వరహాలు. ఆనందం నవ్వాడు.

ఇద్దరూ బయల్దేరారు. వచ్చేకార్లూ పోయే కార్లూ, మాసే పెద్దలూ చూడని పెద్దలూ, చూడలేని, పెద్దలూను. ఆనందానికి ఒళ్లు చచ్చిపోయిన ట్టయింది, తను అలా రోడ్డున పడి నడిస్తున్నందుకు. రోజూ నడుస్తున్నా, ఏ రోజూ కారోజే ఒళ్లు చచ్చిపోయినట్టవుతూ ఉంటుంది అతనికి.

"బాబూ" అన్నాడు వరహాలు.

"ఏం?"

"ఇయాల పొద్దుటేల మా యింటికాడ పిచ్చర్ కంపెని కెల్లానండి. అంతవరకూ ఇత్తానిత్తానని ఇయ్యాల ఎగేసి, సేదన్నారండి. అది మాటనమ్మి, నేను మా సిట్టికి ఉత్తరం రాసేసినాను."

"ఈసినిమావాళ్ళంతా ఇంతేనోయ్ మాట నిలకడలేదు ఒకడికీ.. నా సంగతి చూడూ.." అన్నాడు ఆనందరావు.

ఆనందరావుసంగతిఅచ్చ తెలుగులో చెప్పాలంటే-లాటరికొట్టడం. అతను కాంపుల్ సినేరియోలు రాస్తాడు. ఎవరో అడుగుతాడు. వాడు చూస్తానంటాడు. చూడడు. చూసే అర్హత కలిగిన రోజున, 'ఎవరేనా కథ రాస్తాడు కాని, ఆలూ చూలు లేకుండా సినేరియో రాయట మేమిటండీ' పొండీ మీరు బొత్తిగా అన్యాయమండీ అంటాడు.

నిజానికి ఆనందరావు. కొత్తల్లో వేషాలు సంపాదించడానికి ప్రయత్నించాడు. అది కలిసిరాక, అసిస్టెంటు డైరెక్టరు అవుదామని ఆశపడ్డాడు. రద్దీ ఎక్కువ. "టెక్నికల్ సైను బ్రైని" చేశాడు. అంబ పలకలేదు. అదీ ఇదీ అన్నాడు. ఏదీ సాగిరాలేదు. చివరకి 'సినిమాకథలు, రాయడానికి సిద్ధపడ్డాడు. నాలుగైదు రకాల హీరో పాత్రలు, వాటికి వ్యతిరేక లక్షణా లుండే హీరోయిన్ పాత్రలూ, విలన్ హాస్యగాళ్ళు, వాళ్ళ ప్రియురాళ్ల వేషాలు లిస్టు రాసుకున్నాడు. ఒక్కొ విగినిడజను కథలు రాసుకుని సంచిలో వేసుకుని, సరికొత్త ఆశల చొక్కా ధరించి, గొప్ప వాళ్ళ తొలి చరిత్రలను స్మరించి, సిగ్గు, లజ్జా విస్మరించి, జైత్రయాత్రకు బయల్దేరాడు.

కొందు, ఒద్దు, నాదగ్గర కొల్లలున్నాయి, కొత్తరకం కావాలి, ఆయన ఇంట్లో లేరు, వారికి తీరికలేదు, చేతికి డబ్బువస్తే, సినిమా తీస్తే చూస్తాం వంటి జవాబులు యెదురయ్యాయి.

తీస్తే గీస్తే, మాస్తే వచ్చిన జవాబులు: ఈ కథ పాతదే,' ఇది నాకు తెలుసు, డైరెక్టరు బావమరదికి బాగులేదు. అయినా కొకపోయినా కథ ఒకడు రాయడమేమిటి, నలుగురం కలసి తయారుచేస్తాం. హీరో అభిప్రాయం, హీరోయిన్ అభీష్టం చూస్తాం. నువ్వేం శరత్ బాబువా, షేక్‌స్పియర్‌వా, అయినావాళ్లకే దిక్కులేదు.."

నామాట విని సినేరియో తయారుచెయ్యి. అది చేతనయితే హాయి. పీలైతే రకరకాల పాటలు రాయి. రెడీమేడ్ సినేరియోలైతే కంటికానుతాయి. నలుగురూ కలసి చంపడానికి నీదన్న కథ లేదు కాబట్టి ప్రాణానికి హాయి.

...ఇదుగో ఇలా చూడు. నా మాట విని బాగుపడు. సాఫ్ట్వైనంత నిరాశపడు. ఝామ్మని ఇంటికి నడు...

ఆనందరావు నిరాశ పడలేదు, ఇంటికి నడవలేదు. పాయింటేస్కో అనుకున్నాడు. పెద్దల అడుగు జాడలో బయల్దేరాడు. ప్రాబ్లెం, సొల్యూషన్ మూడు ముక్కలూ రాసేసి, క్షణంలో ఎవరికైనా తెలిసేలా మూడున్నర ముక్కల్లో కథ రాసుకున్నాడు. దీనికి సినేరియోలు దస్తాలకొద్దీ ఉత్పత్తిచేశాడు.


ఓం తత్ సత్ కే. టి కృష్ణమూర్తి ఆచ్చారిగారి



"మేల్‌మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్ఠరోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడు వారలకు మేహరోగ నివారణ నూనె, లేహ్యము. పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి.

నల్లమేహ, ఎఱ్ఱమేహ, పొడలు, మేహదణములు, తిమ్మిర్లు, మతిమాంద్యము, కుషములు, పిత్తకారికము, సూతకవ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి కాళ్లచేతుల మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్నివిధముల దుర్నీరు వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

K.T. కృష్ణమూర్తి ఆచ్చారి&సన్సు, 5/22, మేల్‌మాయిల్ పోష్టు (N.A.Dt.)

ఈ వ్యవసాయం చరణ సాగిస్తున్నంత కాలం అతనికి జరుగుబాటు ఎలా సాగింకో అతనికి తెలియదు. తరచుగానే భోజనం వంటిది చేస్తూ ఉండేవాడు. ముప్పూటలా ఆశలు మాత్రం సుష్టుగా పీక మొయ్యా భోం చేసేవాడు. బస్సుకి డబ్బు లేనప్పుడల్లా ఊహలెక్కి సవారీ చేసేవాడు. పరాభవం పొందినపుడల్లా వరహాలుని గసిరికొట్టి ఓదార్పుకునేవాడు...

"వరహాలూ ఆదీ కథ. మాకావుగా నా సంగతి. బంచినిండా కాగితాలు; వాటి నిండా మనుషులు. రకరకాలవాళ్లు. దుర్మార్గులు, మంచివాళ్లు, అందగాళ్లు, అమాయకులు, చాణక్యులు, చంద్రగుప్తులు, నాగేశ్వరరావులు, రామారావులు, రంగారావులు రేలంగి వెంకట్రామయ్యలూ వాళ్ళమీద నా ఆశలూ, వాటిమీద సౌధాలూనూ..."

"మరి నామీద రాయలేకేటి? నేను లేనా అందులో" అన్నాడు వరహాలు.

ఆనందరావు పకపక నవ్వాడు. "సారీ నువ్వు లేవు వరహాలూ. నేను సృష్టించిన పాత్రలన్నీ హీరో హీరోయిన్ మొదలైన పెద్ద తరహావి. కథలు అమ్మ మాపినపుడు ఇవే ముఖ్యం అన్నమాట. నీవంటి చిన్న చిన్న పాత్రలు తరవాత ఎక్కిస్తాం అన్నమాట" అన్నాడు.

"నేను పెద్ద ఏసాలు ఎయ్యలేనంటావా. అసలు అట్టాంటియి మనకి దొరకవా" అన్నాడు వరహాలు బిక్కమొహం పెట్టి.

"ఛ ఛ అలా బెంగెట్టుకుని అంతలోనే అలా అయిపోతే ఎలా? నే చెప్పలే...... ముందర చిన్న చిన్న వేషాలు వేస్తారు ఎవరయినా సరే. ఎంత పెద్ద యాక్టరైనా సరేనన్న మాట. ముందర చిన్న ఎక్స్‌ట్రా వేషాలు కట్టాల్సిందే. నీవంటివాళ్లనారనుకో..."

"ఉంటే ఏటవుద్ది?"

"చూడు వరహాలూ నువ్వు ముందర బాగా మాట్లాడ్డం నేర్చుకోవాలి. ఏటవుద్ది అనకూడదు. ఏమవుతుంది అనాలి. అలా అంటేనే సినిమాలో ఛాన్సు."

"పోవయ్యా నువ్వు మరీని. సినిమాలో అయితే మాత్రం రౌడీలు ఏటవుద్ది అనకుండా పెద్ద బాస మాట్లాడితే ఏటవుద్ది? రసాభాసం అవుద్ది—'ఛీ గస్... ఈడు అసలు రౌడీయే కాదు. వేసం ఏశాడు వేసం, అంటారు" అన్నాడు వరహాలు.

"నమస్కారమండి" అన్నాడు ఆనందరావు దూసుకుపోయిన కారుని చూసి మందహాసం చేస్తూ.

"ఏటది?" అన్నాడు వరహాలు.

"ఎవరో నాకు తెలిసిన డైరెక్టరులే" అంటూ, ఆగి, కొత్త దర్జాగా సిగరెట్టు తీసి ముట్టించాడు ఆనందం. వరహాలు దిగాలుగా నిలబడ్డాడు.

"చూడు వరహాలూ. అలా దిగాలుగా ఉండకు. నువ్వు అమాంతం ఎలా గొప్పవాడివవుతావో చెప్పనా?"

"చెప్పండి. మరి"

"నువ్వు ఎక్స్‌ట్రా వేషం వేశావనుకో ఓ సినిమాలో. హీరో ఏడుస్తూ గంభీరంగా పెద్ద డైలాగు చెబుతూ ఉన్నప్పుడు, నీవంటి వాళ్ళంతా గుంపుగా చుట్టూ ఉంటారు. హీరో యాక్షన్‌కి నువు రియాక్టు చేస్తావు నీకు తెలియకుండానే. తరవాత ఏ డైరెక్టరో, ప్రొడ్యూసరో, ఆ సినిమా చూస్తూ ఉంటే, నీ మీద దృష్టిపడుతుంది. ఆ లావుపాటి అతను ఎవరు చెప్మా. డైలాగు లేకపోయినా అంత చక్కగా నటిస్తున్నాడు! అనుకొంటాడు. వరహాలూ దాన్నే 'స్టీలింగ్ ఎ సీన్' అంటారు. అప్పుడేమవుతుంది తెలుసా? క్షణాలమీద టెలిఫోను మీద అంపీలమీద వాకబు చేసేస్తాడు. నిన్ను బుక్ చేస్తాడు. అంతే, ఆదే మొదలు-నెల తిరిగే సరికి నువు పెద్ద స్టార్‌వి అయిపోతావు. అప్పుడు నిన్ను చూసి, కథలు రాస్తారన్న మాట" అన్నాడు.

"అప్పుడు రౌడీ యేసాలు ఎయ్యొచ్చు గదూ" అన్నాడు వరహాలు హుషారుగా.

"ఒక్క రౌడీ ఏమిటి. అష్టమైన వర్ణ వేషాలూ వేసెయ్యొచ్చు. హీరో విలన్, హాస్యగాడు, వెయ్యొచ్చు. నీకు సరదాగా ఉంటే, సాధించలేనా అనుకుంటే హీరోయిన్ కూడా వెయ్యొచ్చు. నీ పలుకు వేదం, అవుతుంది. నువ్వు బాక్సాఫీస్ పిచికవి అయినపుడు నీ మాటకి అడ్డెక్కడ, నీ కీర్తికి ఒడ్డెక్కడ..."

వరహాలుకి ఇదేం నచ్చలేదు.

"అయ్యన్నీ నాకు తెల్దుగాని, నాకు రౌడీయేసం కావాల. రౌడీ అంటే మంచోడన్న మాట. ఒకరన్నా నలుగురు ఎదవ రౌడీలున్నారనుకో ఆ నాయాళ్ళు,ఓ పడుచు తిన్నంగ ఎల్తుంటే, దాన్ని అటకాయించి, ఆళ్ల రొండతోపాళెత్తారనుకో, అప్పుడు మంచోడు...అసలు అణ్ణందరూ రౌడీ ఎద అనుకుంటూ ఉండాలన్నమాట. అప్పుడు మంచి రౌడీ ఏంసేత్తాడంటే"

"తెలుసు లేవోయ్. ఆ నలుగురినీ పట్టు చావమోది, ఆ పిల్లని తల్లీ అంటాడు అ లేగా. ఎప్పుడూ ఉన్నదేగా మన పాట" అన్నాడు ఆనందం విసురుగా విసుగ్గా.

వరహాలు చిన్నబుచ్చుకున్నాడు. "అల కరవొత్తే నేనేటి సెప్పేది బాబూ. నే అలాటి ఏసం ఏత్తే సూడాలని మా సిట్టి మనసు. అందుకే గంవావచ్చింది" అన్నాడు

ఆనందం మాటాడలేదు.


వరహాలు రెండుసార్లు పలకరించి, కోప వచ్చిందని గ్రహించి, నోరుమూస కున్నాడు......

లావుగా పొడుగ్గా ఉన్న వరహాలు కొస్త బొద్దుగా ఓ మోస్తరు పొడుగ్గ ఉన్న 'భవిష్యత్కాలానా' ఆనందరావూ చెట్ట పట్టావేసుకు స్టూడియో గేటుదగ్గర కొచ్చే సరికి, 'కాబోలనుకునే హాస్యగాడొకడు' పకాలున నవ్వి 'తేగాబద్దా అని' మళ్ళీ పక లున నవ్వాడు.


రవి టాయ్‌లెట్స్
అందమునకు, ముఖవర్చస్సుకు


సోల్ ఏజంట్లు:—
ది న్యూస్టార్ & కో., మద్రాసు.21





లల్లూరాం అండ్ కంపెనీ,
(స్థాపితము 1926.)
ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు, సరసమైన ధరలకు ప్రసిద్ధిచెందిన
* ఇనుప పెట్టెలు * ఉక్కుబీరువాలు
* క్యాషు బాక్సులు
లల్లూరాం అండ్ కో,
వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1.
క్రొత్త షోరూమ్ - మారుతి సినిమా ఎదురుగా.

# ★ సెరిబ్రల్ సినేమియా ★

వరహాలు చిన్న బుచ్చుకున్నాడు. ఆనందం మాత్రం పట్టలేక, 'తొక్క' అన్నాడు ఆ హాస్యగాణ్ణిచూచి.

గేటవతలదూరాన ఓ జూనియర్ ప్రొడ్యూసరు కనబడ్డాడు. ఆయన్ని చూడగానే ఆనందానికి ప్రాణంలేచొచ్చింది. ఆనందరావు కథని సినిమాతీస్తానని, కథ వీల్లేకపోతే, ఒక డాక్యుమెంటరీ అయినా తీసి పారేసి గవర్నమెంటువాళ్ళకి అమ్మిపారేస్తానని ఆయన బెదిరిస్తూ వచ్చాడు.

"నమస్కారం అండి" అన్నాడు ఆనందం. అంటూనే, చొరవగా, 'గేటుదాటి లోపలకి ఎదురేగాడు. అతని వెంటనే వరహాలూ చొచ్చుకెళ్ళిపోయాడు.

"జాప్రొ" గారు స్టుడియో రోడ్డుప్రక్కన ఓ చెట్టుకింద ఆగి ఉసూరుమన్నారు. శుభసూచకం అనుకున్నాడు ఆనందరావు— ఆయన ఆగడంచూసి. అనుకోడం, ఆయన పక్కన చేరడం, తన కథ సంగతి అడగడం ఆయన ప్రతిభ పొగడడం క్షణాలమీద జరిగిపోయాయి.

"ఆ ఏమియ్యా నీ సొద. ఇపుడు కాదు నీ కథ" అన్నాడాయన విసుగ్గా.

ఆనందం అపార్థం చేసుకున్నాడు. పొగడ్త డోసు చాల లేదని, తన దుస్థితి ఆవేదన 'టెక్నికలర్'లో చిత్రించ లేకపోయాననీ అనుకున్నాడు. అనుకుని మళ్ళీ పుంజుకున్నాడు.

"అన్నీ విచిత్రమైన పాత్రలండి "విచిత్రమైన కాంబినేషన్ అండి. మంచి మెలోడ్రామా ఉందండి మీ చేతప్ప ఇంకోడు న్యాయం చెయ్యలేడు."

వరహాలుకి ఓపిక తగ్గుతోంది. అవతల వేషం పోతుందని బాధ.

"ఆనందం! ఎల్లాగా?" అన్నాడు మెల్లిగా.

"ఉండవయ్యా నువ్వూ నీ సొదాను." అన్నాడానందం.

జూనియర్ ప్రొడ్యూసర్ ఒక్కసారి మట్టగిసలా తన్నుకున్నాడు. ఉత్సాహ అభినయసూచకంగా "నమస్తే నమస్తే" అంటూ చేతులు ఎగరేశాడు. స్టుడియోలోంచే వస్తున్న ఓ కారుని చూసి.

ఆ కారులో ఓ ప్రొడ్యూసరున్నాడు. అతని చేతుల్లో పలుకుబడి, దానిక్రింద స్టార్ వాల్యూగల హీరో హీరోయిన్ విలన్‌లూ ఉన్నారు.

వాళ్లలో ఏ ముగ్గురి—కనీసం ఏ ఇద్దరి లేదా ఒకరి సంతకం ఉన్న కాంట్రాక్టు సంపాదించినా, డిస్ట్రిబ్యూటరు సులభంగా పెట్టుబడి ఇస్తాడు. పెట్టుబడి మినహా ఉత్సాహం, ఉబలాటం, ఉద్రేకం మొదలైన ఇతర హంగులన్నీ ఉన్న 'జాప్రొ' గారికి హఠాత్తుగా ఈ ఊహ తోచింది. గిరాకీఉన్న 'స్టార్స్' సులభంగా దొరకరు చేతి డబ్బు లేనప్పుడు కాస్త పలుకుబడిఉన్నవాళ్ళ సిఫార్సులు కావాలి ఆ క్షణానికి ఇంకో 'జాప్రొ'కి కూడా అలాటిఊహే తోచినట్లు ఈయనకి తెలిసింది. అతగాడు, ఈ పెద్ద ప్రొడ్యూసర్ని బ్రతిమాలి బామాలి, సిఫార్సు సంపాదించడానికి శపథంపట్టి, ఆయన ఇంటిదగ్గర కాసుకు కూర్చున్నాడట. అందుకని, ఈయన్ని దారోనే అటకాయించి, ఆ సిఫార్సువరం ఇస్తానని ఒట్టేయించుకోవడానికి ఈయన తహతహ లాడుతున్నాడు. స్టుడియోలోనే చూశాడు గాని, అక్కడ ఇంకా నలుగురున్నందువల్ల, దూరం ఆలోచించి, కొంచెం ఇవతలగా దారి కాశాడు.

కారు ఆగింది "నమస్తే" అన్నాడు జాప్రొ మళ్ళా—తనకోసం కారు ఆపినందుకు మురిసిపోతూ. కారులో ఆయన ఊహలు మరో పంథాలో నడుస్తున్నాయి. కారు ఆపి డ్రైవరు పరిగెత్తాడు వెనక్కి. కారులోనివారు కూర్చునే నవరసాలూ అభినయించేస్తున్నారు. తలక్రిందులై పోతున్నారు.

"మీతో ఒక్క అర్జెంటు సంగతి మనవి చెయ్యాలి..." అంటూ పాఠం మొదలు పెట్టాడు 'జాప్రొ' కారులోకి తల దూర్చి...

"...అన్నీ విచిత్రమైన విశిష్టమైన కారెక్టర్సండి బాక్సాఫీస్ కావడం గారంటీ...మీరు ఆయిద్దర్నీ గనక ఒప్పించి కాంట్రాక్టు రాయిస్తారా... మేలు మరిచిపోను...మీరు చెబితే వాళ్ళు కాదనరు..."

కారులో ఆయన వినేస్థితిలో లేదు. అద్దంలోంచి వెనక్కి చూస్తున్నాడు 'ఊ' కొడుతూనే. ఉండుండి హఠాత్తుగా తలవంచి ఆలోచన అభినయించాడు 'జాప్రొ' ఆతృతగా చూస్తున్నాడు 'పండా కాయా' అని.

"చూడండి. ఓ ఉపకారం చేస్తారూ" అన్నాడు కారులో ఆయన మళ్లా ఓ సారి వెనక్కి చూసి.


"జాప్రొ" ఎగిరి గంతేసి ఎంతమాట అన్నాడు రెండుసార్లు. అవశ్యం చెప్పండి అన్నాడు.

"ఏం లేదు. ఒక్క సిగరెట్టుఉంటే అర్జంటుగా ఇవ్వండి. మా డ్రైవరు ఇంకా రావటం లేదు."

జాప్రొ కొయ్య బారిపోయాడు. సిగరెట్లు తనదగ్గర లేవన్న సంగతి గుర్తొచ్చి నీరుగారి పోయాడు.

ఒక్క సిగరెట్ మీద ఆధారపడిఉంది తన అదృష్టంఅంతా వెనక్కితిరిగి రెండడుగులు వేశాడు. నాలుగడుగులు అవతల నించున్న ఆనందం, ఏదో గిరాకీ అనుకున్నాడు. సినేరియో చూపించమన్నాడండీ అంటూ దస్త్రం ఇవ్వబోయాడు ఆశగా.

"సినేరియో కాదు. నా బొంద సిగరెట్టుంటే తగలెయ్యండి. మీరూ మీ వెధవ సినెరియోలూనూ" అన్నాడు 'జాప్రొ' ఉద్రేకంతో వణికిపోతూ.



"మీరు రిలా అంటారనుకో లేదండి. అసలు చూడకుండానే వెధవా బోడీ అని పేర్లు పెడితే ఎలా?...అన్నీ విశిష్టమైన పాత్రలు. చక్కటి మెలోడ్రామా ఉంటుందండి."

"సిగరెట్టుండీ సిగరెట్టుండా కొంపలు మునిగిపోతున్నాయి ఆయన అసలే తిక్క మనిషి" అన్నాడు జ్వాప్రో మండిపడుతూ.

"సిగరెట్లు లేవండి. ఐపోన్ అయిపోయాయి ఇందాకే ఒకటుంటే ..."

జుట్టు పీకేసుకోవాలని 'జ్వాప్రో' హృదయం ఘోషించింది. ఒక్క సిగరెటువల్ల తన సముజ్వల భవిష్యత్తు చల్లారిపోతుంది ...సిగరెట్టోయ్ అనుకున్నాడు పళ్లుగిట గరచుకుని. ఆడ్రైవరు ఈలోగా తెచ్చేస్తే తన అవసరం ఉండదు. కారు వెళ్లిపోతుంది. తన ఛాన్సు పోతుంది.

ఇంకో రెండడుగుల అవతలఉన్న వరహాలు వంక చూశాడు.

వరహాలు బీడీకాలుస్తున్నాడు సాలోచనగా.

విధి దుర్విధీ, గతి దుర్గతీ గింం తథిగిణాం అనుకుని మతి ?దా దాపు పోగొట్టుకుని 'జ్వాప్రో' మళ్లా కారువంక తిరిగాడు. బిక్క మొహంపెట్టిన డ్రైవరు కారు స్టార్టు చేస్తున్నాడు. లోపలున్న ప్రొడ్యూసరు గారి కోపంతో కారు భగ్గున మండుతోంది.

"ఆయిద్దరికీ చెప్పి ఒప్పిస్తారుగా... మిమ్మల్నే నమ్ముకున్నాను" అన్నాడు జ్వాప్రో.

"అచ్చేఅదక్కడ కుదురుతుందండీ. డబ్బుతోపని మీరే చూసుకోండి." అని జవాబొచ్చింది.

'జ్వాప్రో' 'ఇసీ' అనున్నాడు అతనికి వైరాగ్యం వచ్చేస్తోంది.

అవతల విచారంగా నిల్చున్న ఆనందం ఇంకొక్క ప్రయత్నంచేశాడు. "చూశారూ మంచి కారెక్టర్స్ చూపిస్తే డబ్బులేకపోయినా కొండమీది కోతులు దిగొస్తాయండి. నాదగ్గిర అలాంటి ఎరలు అద్భుతమైనవి..."

"అబ్బాయ్ లాభంలేదు. అదేం కుదరదు. ఇది డబ్బుతో పని. ఇంకెక్కడైనా చూసుకో" అన్నాడు జ్వాప్రో. అని విసురుగా వెళ్ళిపోయాడు.

ఆనందరావుకి ఏడుపు రాబోయింది. అవతల దిమ్మెడీఅంత మొహం చేసుకు నిల్చున్న వరహాలు నెమ్మదిగా భయంతో సమీపించాడు.

"బాబూ...ఎల్దారా నూటింగ్ కి. ఆళ్లు మళ్లా ఇంకెవళ్లనైనా తీసుకుంటారేమో" అన్నాడు.

"నువ్వెళ్లవోయ్ నాప్రాణంతియ్యక. ఇది


# ఈ వేడుక శుభకాలములో బిన్నీ స్పన్ సిల్కు చొక్కా

## వేసుకుని ఎంతో దర్జాగా కనపడండి



పెళ్లిళ్ల కాలము వచ్చేసింది. ఎంతోమంది మిత్రుల యిళ్లలో శుభకార్యములకు, బంధువులను చూచుటకు విరామము లేకుండా వెళ్లవలసివస్తుంది.

ఇది మీరు దర్జాగా కనపడవలసిన సమయము. బిన్నీవారి స్పన్ సిల్కు గుడ్డతో తయారైన ఒక వాజూకైన సిల్కు చొక్కా ధరించండి. దానిని ధరిస్తే మీకు ఎంతో సుఖముగా ఉంటుంది. మరియు మీ స్నేహితులు, బంధువులు దానిని విశ్చయముగ మెచ్చుకుంటారు.

బిన్నీవారి సిల్కు చొక్కా గుడ్డ ఆశ్చర్యకరముగా తక్కువ ధరలో అసలైన సిల్కు యిచ్చే మెత్తదనము విస్తుంది. అంత తక్కువలో అంత మంచి బట్ట బిన్నీవారు మాత్రమే యివ్వగలరు!

బెంగుళూరు వులెన్, కాటన్ & సిల్కు మిల్సు కంపెనీ లిమిటెడ్

ఏజెంట్సు, సెక్రటరీస్ అండ్ ట్రెజరర్సు:
బిన్నీ అండ్ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

BY. 3244

# ★ సెరిబ్రల్ సినేమియా ★

డబ్బుతో పని. ఎవర్తెపడితే వాళ్ళి తీసుకోరు. నువ్వేపోయి చూసుకో" అన్నాడు ఆనందం మహా హుషారుగా.

వరహాలుకి ఏం పాలుపోలేదు. ఎటూ తేలాడలేదు. అంతలావు అంతెపొడుగు మనిషీ చిక్కచచ్చిపోయి గోళ్లు కొరుక్కుంటూ నిలబడిపోయాడు. కదిలినా మానినా ఆనందానికి ఇంకా కోపం వస్తుందని భయం. సిగ్గుతో అభిమానంతో కుమిలిపోతూ ఉన్న ఆనందరావుకు, మామూలుగానే కోపం వచ్చేసింది; అతన్ని ఓదార్చడానికి.

"ఫో వయ్యా ఫో...నా దగ్గరెందుకు భయం? ఇక్కడ ఎవరికవరవుతారు. ఈ లోకంలో దయకీ ప్రేమకీ తావు లేదు. నీదారి నీదే. పతివ్రత వేషాలెయ్యాకు. నాకు ఒళ్లు మంట" అన్నాడు.

వరహాలు దీనంగా ఒకసారి చూసి, తలవంచుకుని నెమ్మదిగా సెట్స్ వేపు బయల్దేరాడు. చెట్టుమీద కాకి ఆనందం మీద రెట్టవేసింది. తలపైకెత్తి చూశాడు ఆనందం. 42 వాద్యాల నౌషాద్ సంగీతం చెవిలో హోరెత్తింది. చక్కని సన్నివేశం చిత్రించవచ్చుననుకున్నాడు.

తలవంచుకు వెళ్లిపోతున్న వరహాలు, చక్కని హీరోయిన్ కావచ్చు...

ఆనందరావు ఆ సన్నివేశానికి నాయకత్వం వహించవచ్చు....

ప్రేమ వెక్కిరించిన సందర్భం అన్నమాట ... ఫో ఫో ... నా దగ్గర నీకు భయమెందుకని? ఈ లోకంలో దయకీ ప్రేమకీ తావు లేదు. నీదారి నీదే. పతివ్రత వేషాలెయ్యక అవతలికి ఫో" అంటాడు హీరో.

పరిదీనవదన అయిన, సుందరి తలవంచుకుని, దుఃఖపడుతూ నెమ్మదిగా వెళ్లిపోతుంది. నలభై రెండు వాద్యాల సంగీతం భూనభోంతరాలని అదరగొట్టేస్తుంది. గుండె రాయి చేసుకున్న హీరో ఆనందరావు, ప్రపంచాన్ని చూడలేక, తపించి తలపైకెత్తి ఆకాశం వంక చూస్తాడు...డిస్టెంట్ లాంగ్ షాట్...

గాజుల గలగలలు వినబడగానే, ఆనందరావు సినీలోకం లోంచి, భూలోకం లోకి దిగివచ్చాడు.

వర్తమాన తార ఒకామె కంటికి కానింది. ఆనందానికి తెలిసిన అమ్మాయి. సుబ్బులూ అని పిలుస్తాడు. "కాదు కామిని" అనాలి అంటుంది నవ్వుతూ.

"ఏమిటి చెట్టు కొమ్మలవంక అంత శ్రద్ధగా చూస్తున్నారు ఛాన్సు ఇవ్వకపోతే ఈ కొమ్మకి ఉరేసుకుంటానని ప్రొడ్యూసర్లని బెదిరిద్దామనా?" అంది కామిని.

"తాడు కొనడానికి డబ్బెక్కడ తేను?... నేను గొప్పవాణ్ణయేలోగా నువ్వు పెద్ద స్టార్‌వి అయిపోతే, ఈ చెట్టెక్కి దూకేసి"

"అయితే పల్లాగ్రౌండ్ రాసి సిద్ధపరచుకోండి. నెల తిరిగేసరికి నేను మీ రన్నంతదాన్ని అవుతాను. నాకు అమ్మమ్మ దొరికింది. ఒట్టు" అంది.

"ఎప్పుడూ? ఎలా? ఎక్కడా?" అన్నాడు ఆనందం కళ్లు పెద్దవి చేసి.

"ఈ ఊళ్లోనే లెండి. ఇంక చూస్కోండి అదృష్టం ఎలా తిరుగుతుందో" అన్నది కామిని.


అమ్మమ్మ గార్డియన్‌గా ఉన్న వాళ్లందరికీ అదృష్టం చప్పున పడుతుందనీ అతి త్వరగా తారాపథంలో కొరక్కొరా ఊరేగవచ్చుననీ ఆ పిల్ల శ్రేయోభిలాషి ఎవరో గట్టిగా నచ్చజెప్పి, అందుకు ప్రత్యక్ష నిదర్శనాలు చూపించాడు.

కామినికి ఆ బాపతు బంధువు లెవరూ లేరు. ఉంటే, సిరి వరిస్తుందని ఆశ. అందుకని వెతికి వెతికి, మనవరాళ్లు [illegible] లేక అవస్థపడుతున్న ఓ అమ్మమ్మని మాట్లాడి కుదుర్చుకుంది.

"హౌరా మంచిదే" అన్నాడు ఆనందరావు మందహాసం చేస్తూ. చూసి చూసి గట్టిగా నవ్వి హేళన చేయడానికి మనసొప్పలేదు అతనికి.

"అమాయకత్వం వల్ల నీ అందం మరింత శోభిస్తోంది సుబ్బులూ" అన్నాడు కొత్త [illegible].

(58-వ పేజీచూడండి)



# ★ సెరిబ్రల్ సినేమియా ★

(26-వ పేజీ తరువాయి)

"మీరు బలేగా మాట్లాడతారు. ఇక్కడ పనిచేయకపోతే, అవన్నీ డైలాగులుగా రాసి ఎవరికన్నా చూపించరాదూ"? అంటూ కిల కిల నవ్వింది కామిని.

"నువ్వు భలేగా నటిస్తావు—లోపల కకవక ఆకలేస్తున్నా ఎంత కులాసాగా ఉన్నావు?"

"మీకేమన్నా ఆకలేస్తోందా. చెప్పండి. డబ్బులిస్తా" అంటూ నే రొండినున్న బొందు నంచి తీసింది కామిని.

"అదేవిటి డబ్బులూ. పల్లెటూరి నుంచి వచ్చావను"

"ఓస్...భావనగా తిరిగేవాళ్ళు పట్టుకు తిరిగే ఎరకల బుట్టలవాటికేం తీసిపోలేదు లెండి. ఎంత కావాలి చెప్పండి. నా దగ్గర అరణా లున్నాయి" అంది.

"అక్కర్లేదు నాకేం వద్దు ఊరికనే అన్నా."

"పోనియ్యి నాదగ్గర మొహమాటం ఏమిటి. తీసి తీసుకుని కాఫీ తాగు...కష్టార్జితండే. అన్యాయం డబ్బు కాదు" అంది కామిని.

ఆనందం ఆమె వంక చూశాడు. కామిని కళ్లు సూటిగా వాడిగా నిష్కల్మషంగా అతని వంక చూశాయి.

ఫక్కున నవ్వింది. "మీరు చాలా మంచి వారు. మీరు పెద్ద స్టారయి, చాలా డబ్బు సంపాదిస్తే..." అంటూ తీసి అతని జేబులో పడేసి చరచర నడిచి వెళ్ళిపోయింది కామిని కుమారి.

"నువ్విచ్చిన డబ్బులు" అని గొణు క్కున్నాడు ఆనందరావు కదలలేక, మెదల లేక.

"నువ్విచ్చిన డబ్బులు..." చక్కని పేరు. మంచి కథ అల్లవచ్చు. చక్కని సీనేరియో రాయొచ్చు. ప్రఖ్యాతమైన పిక్చరు తియ్యొచ్చు...ఆనందరావుకి మతి పోయింది. అర్జంటుగా సినిమా తియ్యాలను కున్నాడు...అంతకన్న ముందు కథ రాయాలిగా......సీనేరియో, పాట ట్యూడియో కాంటీన్‌కి వెళ్ళి కాఫీ తాగేశాడు గబ గబ.

* * *

గబగబ, హుషారుగా తిరిగేసి ఇట్టే రూపాయి అప్పు సంపాదించాడు. దస్తా కాగితాలూ, పెట్టె సిగరెట్లు కొనుక్కొని, ఇంటికి బయలుదేరాడు. సందు మొగలో కిల్లీకొట్టుబడ్డీకి బాకీ అర్ధరూపాయి చెల్లించి, స్వేచ్ఛగా గాలిపీల్చి, చకచక గదికి వెళ్ళి కథ వ్రాయడం మొదలుపెట్టి సాయంత్రం దీపాల వేళకి ముగించి అవతలపారేశాడు.

* * *

ఇంటాయన విశ్వనాథంగారు తొంగిచూశాడు. ఏమిటి బాబూ చేస్తున్నావు అన్నాడు నవ్వుతూ.

"కథండి అద్భుతమైన కథ. అత్యద్భుతమైన పాత్రలండి ... చూస్తారా చెప్పనా..." అన్నాడు ఆనందరావు.

"నాకెందుకోయ్ ఏనాడూ ఈ సోలికి పోనివాణ్ణి. నాసిఫార్సు ఇచ్చావా?"

"లేదండి - పొద్దున ఒక కథ పట్టుకు బయలుదేరాను, దారిలో ఇది తోచింది. నరే ఇది రాసిచూపిద్దామని వెనక్కొచ్చేశా" అన్నాడు ఆనందం.

విశ్వనాథంగారు నవ్వి వెళ్ళిపోయారు.

ఆనందం తల దువ్వుకుని, కాగితాలు చేత బట్టుకుని బయలుదేరాడు.

గంటలో గబగబ తిరిగొచ్చాడు. అతను కలుసుకున్న ఆసామి విచారం వెలిబుచ్చాడు. అర్నెల్ల తరవాత కనబడితే తప్పకుండా ఆలోచిస్తానని హామీ ఇచ్చాడు. అప్పటికి కొత్త కాఫీ కూడా ఇచ్చాడు. పాయనా!

... ఆయన వ్యాపార దక్షుడు కాడు. ... కాని వాళ్ళకివి రోజులు కావు...

ఆయనమీద కొండంత ఆశ పెట్టుకు వెళ్ళిన ఆనందరావు బోలెడు జాలిపడి కన్నీరు కారుస్తూ - ఇంటికి దక్కొచ్చి, సిఫార్సుత్తరం ఇచ్చిన విశ్వనాథం గారికి అముక్క కాస్తా చెప్పి తలవాల్చి నిల్చున్నాడు.

"ఫరవా లేదు లేవోయ్ నేను కనుక్కుంటా లే...నాకు ఈ ఫీల్డ్‌తో ప్రమేయం లేకపోయినా, తెలిసినవాళ్లు కొందరున్నారు కనుక్కుంటా లే భయపడకు" అన్నాడాయన.

* * *

ఆనందరావు, గుమ్మంలోకొచ్చేసరికి వరహాలు కనబడ్డాడు. మెట్లదగ్గర నిల్చున్నాడు విచారంగా మీసాలు దువ్వుకుంటూ.

ఆనందానికి తనమీద కలిగిన జాలి యావత్తూ, వాత్సల్యం అయిపోయి, వరహాలు మీదికి మళ్ళింది.

"ఏం వరహాలూ అలా ఉన్నావ్. దా లోపలికి వేషం ఇవ్వలేదా?" అన్నాడు ఆనందం ఆప్యాయంగా.

ఆనందం కోపం తగ్గినందుకు వరహాలు మురిసిపోయి లోపలికొచ్చాడు.

"లేదుబాబూ. దొంగలసీను షూటింగయిందండి. రౌడీవేషం అసలు వేదన్నారు. పోనీ, దొంగోడి వేషమేనా ఇమ్మంటే నేను పొమ్మన్నారండి. కావలిస్తే లావుపాటి పోలీసోడి రోలిచ్చుకోమన్నారండి."

"ఏడవకపోయారు. లావుకాపోతే, సన్నపాటి వాడి వేషం నీకెలా యిస్తారు." అన్నాడానందం నవ్వుతూ.

"అసలది కాదండి, దొంగోడివేషం అయితే డైలాగు లేకపోయినా కొంత యాక్షన్ పెయ్యొచ్చు. ఇదేటిది బొమ్మలా నిల్చునేది. అదిసరే రౌడీవేషం లేకపోడం పాలక యేలాకోలం కూడా ఆడారండి. నేనంట...లావంటా..."

"కాదు మరి" అన్నాడు ఆనందరావు నవ్వుతూ.

"మరంటా...నాకు దొంగోడి వేషం ఇస్తే కైలు పెట్టింగు అసలే పట్టదంట."

"పోనీలే అదేపోయింది. ఇలాంటి వాటికి బాధరు చెయ్యకు నీకు మంచి వేషం నే నిప్పిస్తా" అన్నాడు ఆనందం.

"నాకు రౌడీవేషం కావాల. మంచోడన్న మాట. దారంట ఎళ్లే ఓ యాడుపడుచుని నలుగురు ఎదవనాయాళ్లు అల్లరి పెడుతారనుకో..."

"మళ్ళీ మళ్ళీ అప్పుడు నువ్వు వాళ్లని బాదుతావు."

"అద్గదీ...మళ్ళీ మాత్తానికి నేను రౌడీలాగే ఉంటా..."

---

కూర్చున్నాడు. నెడ్‌లాండ్ అట్టుడికిన ట్టుడికి పోతున్నాడు. అంతలో మా కొక ధ్వని వినిపించింది. తలుపులు తెరుస్తున్న చప్పుడే అది! వెంటనే తలుపులు తెరుచుకున్నాయి. జలాంతర్గామి నాఖుదా నెమ్మదిగా లోపలికి వచ్చాడు.

అంతలోనే నెడ్‌లాండ్ అమాంతంగా ఆ నాఖుదామీదికురికి గట్టిగా అతని గొంతుకు పట్టుకున్నాడు! ఆ నాఖుదాకు ఊపిరి ఆడలేదు.

కాన్సెల్ ఆ నిర్భాగ్యుణ్ణి విడిపించబోయాడు. నేను కూడా కాన్సెలుకు సాయపడుతున్నాను. అంతలోనే అతిగంభీరంగా నాకు ఫ్రెంచి భాష వాక్యాలు వినిపించాయి. ఆ మాటలు విని నేను నిర్ఘాంతపోయాను! నాకు వినిపించిన వాక్యాలివి!

"నెడ్‌లాండ్! కొంచెం తగ్గు! ఇదుగో ప్రొఫెసర్! నేను చెప్పే మాటలు శ్రద్ధగా విను!"

—ఇంకా ఉంది.

# ★ సెరిబ్రల్ సినిమియా ★

"అలాగే ఉందుగాని, ఉందుగాని... పద అలా వెళ్ళొద్దాం" అన్నాడానందం.

* * *

కోట్లని అరగతీసే వాహనాలకి షర్కారు వారు పన్ను పనూలు చేస్తారట ఆనందం బాహాసం ఆకుజోళు సినిమాకంపెనీలు, డైరెక్టర్లు, నటీనటులూ ఉండే రోడ్లవెంట తిరిగి తిరిగి అరిగి పోవడంతో పాటు కొన్ని కోట్లను అరగతీశాయి. గవర్నమెంటువారిది గమనించలేదు. గమనిస్తే చాలామందికి జరిమానా వేసి, పోషించవలసి వస్తుందికదా అని. లాభ్రపాటి వరహాలు అలాగే రోడ్డీ వేషం కోసం రోప్పుతూ తిరిగి తిరిగి అలసిపోతున్నాడు.

ఆనందం అద్దెకున్న ఇంటాయన విశ్వనాథంగారుకూడా, ఆనందానికి సహాయం చేయడంకోసం, పాకం ముప్పూటలా పని కలిపించుమని ప్రదక్షిణ ప్రయత్నం చేస్తున్నారు. 'సినిమాక్లబ్బు మంచి కస్ట్రీ' అన్న ఊహ కలిగిందాయనకి క్రమంగా.

* * *

హఠాత్తుగా ఒకరోజున అనందరావు ముఖం, చాలారోజులతరవాత తొలిసారిగా ఆనంద పూరితం అయిపోయింది. ఒకానొకరోజున, స్టూడియో చెట్టుకింద అతన్ని అక్కడేదిరి పొమ్మన్న చిన్న సైజు ప్రొడ్యూసరుకి అర్థంటుగా కథ కావలసొచ్చి ఆనందరావుది తీసుకున్నాడు.

ఆనందరావు పరమానందరావయిపోయి, కొంతసేపు అలాగేవుండి, మళ్ళీ మామూలు యథాస్థితికి వచ్చాడు.

ఈ ప్రొడ్యూసరుకి ఇంకోఆసామి అన్ని విధాలా అడ్డొస్తూ ఒస్తూ, ఒకసారి పరాభవం చేసి అవమానించాడట. ఇప్పుడు అతగాణ్ణి ఇతగాడు పబ్లికున అవమానించి కాస్త చేయ దలచాడట.

వరహాలుని పిలిపించాడు. "వేషం ఇస్తా, ఫలానావాణ్ణి పట్టుకుని తంతావా?" అన్నాడు.

"ఛీ. ఛీ. ఎందుకు? నావల్లగాదు అలాటి ఆదరపనులు" అన్నాడు వరహాలు.

ప్రొడ్యూసరుగారి ప్రయత్నాలు ఫలిసిరాలేదు. కిరాయికి రౌడీల్ని పాడుకోవడం అంటే ఆయనకి భయం. ఆలోచించుకోమన్నాడు. వరహాలు ఆలోచించి ఆదేశమిచ్చాడు.

కథ ఈ దశలో ఉండగా ప్రొడ్యూసరుగారికి ఆనందరావు తటస్థపడ్డాడు. ఆనందం ఊఁ అంటే వరహాలు ఊఁ అంటాడని ఆయనకి తెలిసింది. ఆనందం కథ సినిమా తీస్తానంటే, ఆనందం ఊఁ అంటాడని బాగా తెలుసు.

కాని, తీరా ఆనందాన్ని పిలిచి, కథ తీసుకుంటానని, ప్రకటన చేసి, అసలు సంగతి చెప్పేసరికి అతను ససేమిరా అలా కుదరదనగలిగాడు.

"అతను పట్టి కుర్రవాడులాగుండి. గోలంటి వాడు. ముఖ్యంగ అతిస్నేహితుడు, ఇలాటి దాంట్లో దింపడం" అన్నాడు.

ప్రొడ్యూసరు శతవిధాలా ప్రతిమిలాడాడు. వరహాలు ఖూనీలెం చేయ్యక్కర్లేదన్నాడు. ఊరికే వాడి ఒంటిమీద చెయ్యేసి అవమానిస్తే చాలన్నాడు. అసైన ఏమైనా నష్టే, తన ప్రాణం అడ్డొస్తానన్నాడు. చేతికొచ్చిన అవకాశం చెడగొడుకోవద్దని కూడా ఆనందాన్ని హెచ్చరించాడు. ఫిలింకీ చరిత్రలో ఇటువంటిపనికి ఇదే తొలిసారి కాదన్నాడు.

ఆనందరావు మెల్లిగా, మెల్లిమెల్లిగా, కరిగిపోయాడు. సరే చూదాం అన్నాడు.

అవతలగదిలోనే వరహాలున్నాడు. ఆనందం అక్కడికి వచ్చేసరికి పాతికేళ్ళ కుర్రాడొకడు వరహాలుని "అసిస్టెంట్ డైరెక్టర్" చేసేసి నానాఅవస్థా పెడ్తున్నాడు. కేయాన్లాగు, డెకరాన్ కాకోనుర్తు తొడుక్కున్నాడు అకుర్రాడు. ఖరీదైన చలువ కళ్ళజోడు తగిలించడంతో 'డైరెక్టోరియల్ లైను'కి అర్హతసంపాదించేసుకున్నాడు.

వరహాలు మీసాలు రౌడీ వేషానికి చాలవని అతగాడు డబాయిస్తున్నాడు.

ఈ రకంవాళ్లు చాలమందిని ఆనందం ఎరుగును. ఉబలాటంతోపాటు, ఖరీదైన గుడ్డలుకూడా ఉంటే. సినిమా కథా రచన దగ్గిర్నుంచి, ఫిలింప్రింట్లు తియ్యడంవరకూ అన్నీ తెలిసినట్టేనట.

"వరహాలూ మాట" అన్నాడు ఆనందం.

"రిహార్సల్సు జరుగుతున్నాయి ఇప్పుడు వీల్లేదు" అన్నాడు అసిస్టెంటు డైరెక్టరు.

"నువ్వు డైరెక్షన్ చెయ్యడం నేర్చుకోవడానికి అతగాడే దొరికాడా!... పంపించు" అన్నాడు ప్రొడ్యూసర్ అగది గుమ్మంలోకి వచ్చి.

అసిస్టెంట్ డైరెక్టర్ 'స్టయిలిష్‌గా విధవమొహం' వేసి, 'అల్ రైట్ కట్' అని గొణుక్కున్నాడు.

ఆనందరావు వరహాలు చెయిపట్టుకుని పెరటివేపున ఉన్న చెట్టు దగ్గరికి తీసుకెళ్లాడు.

రెండు నిముషాలసేపు కర్తవ్యం తెల్చుకోలేక అవస్థపడ్డాడు ఆనందరావు. వరహాలు తనమాట వింటాడు. గోతిలో దూకమంటే కళ్ళు మూసుకు దూకేస్తాడు. అలా దూకితే, ఇప్పుడు తనకి లాభం. వరహాలుకి దెబ్బ తగలొచ్చు తగులుతుంది. అప్పుడు తను ఆదుకోలేడు. అమాయకుణ్ని ఇలా వాడుకోవచ్చునా అని బాధపడ్డాడు ఆనందం. మారాంతరం లేనప్పుడు వాడుకోక తప్పదు. దీనివల్ల తనూ, తనవల్ల అతనూకూడా బాగుపడతారు.

ఉత్తిది. నత్తిఅబద్ధం. మోసం. తను టోకరా తింటున్నాడు తింటూ తింటూ, ఆ సంగతి తెలుసుకుంటూ వరహాలుకి టోకరా తినిపిస్తున్నాడు.

"ఏటేబాబూ ఆలోచిత్తున్నారు" అన్నాడు వరహాలు ఉండబట్టలేక.

అక్కడితో ఆనందం ఆలోచనలు అంతమయ్యాయి. మంచో చెడ్డో ఏమయినా సరే అని తెగించాడు.

"చూడు వరహాలూ నువ్వు లేఫు ఫలానా వాణ్ణి స్టుడియోలో తన్నాలి. ఎందుకని అడక్కు......"

"ఎందుకు బాబూ ఊరికినే తన్నడం. పోయాసరుగారు కూడా ఇందాక ఇదే చెప్పారు"

వరహాలుకి నచ్చచెప్పడానికి అట్టే సేపు పట్టలేదు ఆనందానికి.

"చూడు వరహాలూ నేను చెప్పేవ మనిషి మంచివాడు కాడు. ఆడపిల్లల్ని నానా అవస్థలూ పెడుతున్నాడు. నువ్వు కనక ఇప్పుడు 'మంచి రౌడీలా' వాణ్ణి తన్నితే, ఈ ప్రొడ్యూసరుగారు చూస్తే, వారికినీ యాక్షన్ సంగతి ఇట్టె తెలిసిపోతుంది. అప్పుడు నీకు ఇట్టే వేషం దొరుకుతుంది. చూసుకో మరి" అన్నాడు గంభీరంగా.

వరహాలుకి ఆనందం చెప్పిన మాటల్లో రెండు పాయింట్లూ బుర్రకెక్కాయి

"తన్ని నప్పుడు, జాగ్రత్తసుమా. నువ్వు అతణ్ణి వాళ్లకు అల్లరి పెట్టుతున్నాపుటగా అందుకు తంతున్నాను అని చెప్పినా అనకూడదు. ఇంకేదేనా వంక పెట్టి తన్నాలి తెలిసిందా" అని హెచ్చరించాడు ఆనందం.

వరహాలు తల ఊపాడు. కథ ఎలా నడపాలో కూడా మప్పేశాడు ఆనందం.

* * *

కథ పగంవరకు సవ్యంగానే నడిచి చెడిసి కొట్టింది.

ఆనందం, అతన్ని ఆకెట్టిన ప్రొడ్యూసరు, అతని పైనాతీలా కబుర్లాడుతూ ఉండగా, తన్ను నడవలసిన ఆసామి పెరటెట్టు


ప్రఖ్యాత నంజనగూడు పండ్లపొడి తో
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్మస్ కస్తూరి మాత్రలు...సీసా 0-8-0
కర్జిక్ గోరోజన మాత్రలు... - 0-8-0
బాలక్స్ ఎదిగేపిల్లలకు మాత్రలు... - 0-8-0
మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు

చూస్తూ ఆలోచిస్తూ ఆ పక్కగానే నడుస్తున్నాడు. ఆ పక్కగానే పోతున్న వరహాలు అడ్డబడి తనకి రౌడీవేషం ఇచ్చే విషయం ఏమైందన్నాడు. ఆయన నవ్వి ఊరుకున్నాడు. ఆనందందగ్గర తరిఫీదై వచ్చిన వరహాలు రెట్టించాడు. ఆయన విసుక్కున్నాడు.

"ఏటయ్యా ఇత్తాను ఇత్తాను అని సెప్ప రాదు. ఇసుక్కోడం ఎందుకు ఎవడి గొప్పా డిదే. నీ గొప్ప నీ యింటికాడే. జాగర్త మరి" అన్నాడు.

ఆయన మరింత విసుక్కున్నాడు.

"జాగర్త గీగర్త అంటున్నావు ఏం గిరాకీ. ఏంచేస్తావు? తంతావా పెద్ద? ఒళ్లు జాగర్త" అన్నాడు.

"తన్నడం ఏం కెమ్మ యిద్ది అనుకున్నా వేటయ్యా. ఇదుగో తంతున్నా ఏంసేత్తావేటి?" అంటూనే వరహాలు ఒక్క చెంప కాయవేశాడు.

జరగాల్సినంత రభసా జరిగింది. ఆయన తిరుగు దెబ్బకొట్టాడు. నలుగుర్నీ పిలిచాడు. వచ్చినవాళ్లు వరహాల్ని పట్టేసి చెంపలు వాయగొట్టి బయటకి నెట్టించారు.

వరహాలు బిక్కచచ్చిపోయాడు. కంట నీరు తిరిగింది. వాచిన చెంపలను అరచేతులతో ఒత్తుకుంటూ, కన్నీటి పొరలలోంచి ఆనందం ఉన్న వేపు దీనంగా చూశాడు.

అతని ప్రాణానికి ఎవరూ ఏమీ అడ్డొత్తలేదు.

ఆనందం మొహం చెల్లక, ముందుకువచ్చే ధైర్యంలేక, చెట్టుచాటున తలదాచుకున్నాడు........జాప్రోగారి మొహం ఓ మోస్తరుగా వికసించింది.

"కొంప మునగలేదుగా. ఎందు కలా ఇదౌతారు?" అన్నాడు ఆనందాన్ని చూసి.

"అబ్బెబ్బె. ఏం లేదండి అన్నాడు ఆనందం నవ్వు తెచ్చుకుని.

* * *

ఆనందం తెచ్చిపెట్టుకున్న ఆనవ్వు ఆరోజు సాయంత్రంవరకూ వెలగలా పట్టుకు కూర్చుని, టాన్ మని రాలిపోయింది. ఆశపెట్టిన ప్రొడ్యూసరు, డబ్బు పెడతానని అతన్ని ఆశపెట్టిన డిస్ట్రిబ్యూటరు 'నేను నటిస్తానని' మాట యిచ్చిన నటుడు 'అలాగే' నన్న హీరోయిన్ గార్డియన్, కారులో వచ్చిన ఇంకో యిద్దరూ కలిసి ఆనందం మొహం ముందు అతని కథని తిరగేశారు మరగేశారు. పాటలు పెట్టారు. కథలో కొందరిని చంపారు. చచ్చినవాళ్ళని బ్రతికించారు. కొందరిని పుట్టించి, తపతప చంపారు. చివరికి యావన్మందినీ మళ్ళీ ఆఖర్న బతికించారు.

"ఈ హీరోకి గిరాకీలేదు. ఆవారా మార్కు హీరోలు ఉంటేనే బాక్సాఫీస్ కోటని జయిస్తాం" అన్నాడు డిస్ట్రిబ్యూటరు.

"మరే నా ఊహా అంతే" అన్నాడు నటుడు.

"అంతేనా!" అన్నాడు ప్రొడ్యూసరు ఆనందంవంక తిరిగి. 'పాయింటే' అన్నాడు ఆనందం బాధగా.

"ఈ హీరోయిన్ ఏర్పాటు బాగులేదండి. ఖరీదైన కాస్ట్యూమ్ వేసుకోడానికి ఒక ఛాన్సుకూడా ఉన్నట్టులేదు" అన్నాడు హీరోయిన్ గార్డియన్.

"మరే లేనట్టుంది. అయితేనేం డ్రీం సీక్వెన్సు పెడదాం." అన్నాడు ప్రొడ్యూసరు.

"ఏదో ఉద్ధరించినట్టు ఒక్క సీక్వెన్సేనా."

"దానికేముంది నాలుగైదు పెడదాం. ఒకటి హీరోకల, ఇంకొకటి హీరోయిన్ కల, మరోటి విలన్‌ది, నాలుగోది...."

"ఈ కథలో హీరో చివర్న చచ్చిపోవడం నాకు నచ్చలేదు..." అన్నాడు నటుడు.

"దానివల్ల ఆ పాత్ర మరింత రాణిస్తుందండి. ఒక లక్ష్యంకోసం త్యాగం..."

"నాన్సెన్స్. చివర్న చచ్చే హీరో రోల్సు ప్రిన్సిపుల్‌కి విరుద్ధం."

"పాయింటేనండి" అన్నాడు ఆనందం నీరసంగా.

* * *

కథమీద కాన్ఫరెన్సు ముగిసింది. టెలిఫోనుమీద ఓ కవి వచ్చాడు.

స్థూలంగా కథ చెప్పి, హీరో హీరోయిన్లను ఎలా అంతం చెయ్యాలో 'పెద్దలు' ఖరారు చేసేలోగా, మూడు వంతులు కథ సవివరంగా తయారు చేయవలసిందని ఒప్పగించారు.

"మరి నేనో" అన్నాడు ఆనందరావు.

తరవాత మాట్లాడదాం ఉండమన్నాడు ప్రొడ్యూసరుగారు.

అంతా వెళ్లిపోయిన తరవాత, అమ్మయ్య అన్నాడు. అర్నెల్లలో తను ఇంకో సినిమా తీయదలచాడనీ, అపుడు గనక ఆనందరావు కనబడితే తప్పకుండా ఎంగేజ్ చేస్తాడనీ మాట ఇచ్చాడు.

"ఈ కథో?" అన్నాడు ఆనందం.

"ఏ కథ. ఇప్పుడు తయారైనది నీది కాదుగా. అది మేమంతా నిర్మించాం... ఇది డబ్బుతో పని. మీరు బాధపడతారని మేం సాహసించి ఏమీ చెయ్యలేం" అన్నాడు ప్రొడ్యూసరుగారు.

"పాయింటే" అన్నాడు ఆనందరావు. అతనికి ఈసారి బాగా ఏడుపు రాలేదు. పాయింటు తెలుసుకోగలిగాడు కాబట్టి అయితే ఏడుపుకన్న, చిరాకు, కోపం ఎక్కువ వచ్చాయి. ఒక రకం రోత పుట్టింది.

* * *

"ఛీ" అనుకున్నాడు రోడ్డున పడిపోతూ. అలవాటుకొద్దీ, పరాకుగా ఇంకో సినిమా కంపెనీలోకి చొరబడ్డాడు.

"ఏంబాబూ" అంటూ వరహాలు ఎదురవడంతో స్పృహ వచ్చింది. ఆనందానికి. గుండె గతుక్కుమంది వరహాలు ఏమంటాడో ఏం చేస్తాడోనని.

"ఆరికివచ్చిందా బాబూ. వేసం ఇత్తారా మనకి" అని అడిగాడు వరహాలు కొంచెంత ఆశతో.

ఒక క్షణం ఆశ్చర్య పడ్డాడు ఆనందం వరహాలు మంచి మనసు చూసి. ఆప్యాయంగా అతని భుజాన చెయ్యివేసి, "రా వరహాలూ, పోదాంపద మన ఊరుకి" అన్నాడు బయటకు నడుస్తూ.

"వేసం ఇవ్వనన్నారా?"

"ఇచ్చినా మనకొద్దు. మనవంటి వాళ్ళకి, నీతి జాతీలేనిచోట చోటులేదు." అన్నాడు ఆనందం కసిగా.

వరహాలు విస్తుపోయి నిల్చున్నాడు.

"ఎవరుబాబూ. నువ్వేనా అంత చక్కని మాట అన్నావు."

ఆనందం ఉలిక్కిపడి పక్కకి చూశాడు.

కామిని, ఆమె గార్డియన్ అమ్మమ్మ అక్కడ నిల్చున్నారు.

"సుబ్బులూ" అన్నాడు ఆనందం.

"నా పేరు కామినీదేవి. అది సరేగాని, నువ్విప్పుడన్నమాట ఇంకెప్పుడూ అనబోకు తెలిసిందా?" అంది కామిని.

"ఏం. మధ్య నీకేం?"

"నాకే కావాలి. నేను దీనిమీద ఆశ పెట్టుకున్నాను. పది మందికి అన్నంపెట్టే ఉపాధిని, పదిమంది నమ్ముకున్నదాన్ని, ఎన్నడూ తిట్టకు. నువ్వు ఒరుగుతుందనుకున్నదేదో వచ్చి పడకపోతే, నోటి కొచ్చినట్టు...ఇదుగో, మీవూరికా వంటున్నావు కదూ. నిక్షేపంలా వెళ్ళు. వెళ్ళే ముందు ఒక్కసారి నువ్వు అద్దెకున్న ఇంటి నెత్తిమీద ఏముందో చూడు" అనేసి చరచర వెళ్ళిపోయింది కామిని — వాళ్ల


## అధైర్య పడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX— ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టరు రత్నంసన్స్,(Estd 1904)
మలకపేట బిల్డింగ్సు-హైద్రాబాద్-2.
(దక్కన్)

# సెరిబ్రల్ సినేమియా

'అమ్మయ్య' లెక్క పెట్టుకుని 'రాజోదాం' అంటూ.

"సుబ్బులూ" అన్నాడు ఆనందం...

* * *

వరహాలూ ఆనందం తలవంచుకుని, ఆలోచిస్తూ బయల్దేరారు.

సూర్యుడు అస్తమిస్తున్నాడు.

ఆనందం ఇంటికి వెళ్ళేసరికి, ఇంటాయన విశ్వనాథంగారు కూడా పుడిగా ఉన్నారు.

మేడకి కొత్తబోర్డునొకటి వ్రేలాడతీసి వుంది.

ఇంటాయన పేరుక్రింద, సినిమా సర్టిఫికెట్టుకి అక్కడే ఏమి చేసిపెట్టబడునో రాసి వుంది. అందులో కథలు, పాటలూ వ్రాసి పెటబడడం దగ్గరనుంచి నటించి పెట్టబడడం మొదలైన అనేకఅంశాలున్నాయి. ఆయన ఫలానాఫిలింలో బుక్ అయిన వైనం కూడా ఆ బోర్డులో ఇమిడ్చి వుంది.

"ఏటిబాబూ ఈ బోర్డు యవ్వారం?" అన్నాడు వరహాలు కొంచెం ఆశ్చర్యంతో.

"సెరిబ్రల్ సినేమియా" అన్నాడు ఆనందం, ఆ బోర్డుని మళ్ళీ మళ్ళీ చదువుతూ. బుర్ర గిర్రున తిరిగింది....

సూపర్ ఇంపోజ్. సుడుల క్లోజప్. అందులో గిర్రున తిరిగే రైలుచక్రాలు ... కట్" అనుకున్నాడు ఆనందరావు.

* * *

"వరహాలూ!" అన్నాడు ఆనందం.

"బాబూ!"

"మనం ఊరికి వెళ్ళొద్దు"

"ఇక్కడే ఉండిపోదా రా?"

"ఔనుమరి. నాకుమళ్ళీ ఓ మంచిఐడియా వచ్చింది. మళ్ళీ కథ రాస్తాను. ఓ ప్రొడ్యూసర్ చూస్తానన్నాడు..."

"మరి నాకు వేషం ఇస్తారా..."

"ఆ ఛాన్స్ నాది."

"వేషం అంటే గాడీ వేషం...గుంటో దున్న కూటం..."

"మరే. కూటానికి గాడీలా ఉంటాడు."

"అంతే అంతే...ఓ పదును వొక్క తిన్నంగ ఎల్లావుంటుంది...అఫ కేసెనా వలసుకు గాడీవాయాల్లు..." ★

స్థాపితము : 1920 సం॥రం.
సమస్త చర్మవ్యాధులకు,
తెలుపు మచ్చలు వగైరా
లకు చికిత్సా నిపుణులు.
రెడ్డి & కో., (రిజిష్టర్డు)
గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా
(వయా) ...

# దుమారం

(27 వ పేజీ తరువాయి)

గానీ ఆయనసంగతంటే నాకు అరికాలి మంట నెత్తికెక్కుతున్నది.

శర్మ : (ప్రవేశిస్తూ) శాస్త్రిగారూ! (అందరివంకా చూస్తూ నాలోచనగా నిలబడ్డాడు.)

గిరిజ : (చివాల్న లేచి నిల్చుక్కొంటుంది.)

సూర్యం : (బిక్కు బిక్కు మంటూ చురచురా శర్మగారివంక చూస్తూ గిర్రున తిరుగును.)

శాస్త్రి : రండీ కూచోండి నుంచున్నారేం?

శర్మ : (కూర్చుంటూ) కుమించాలి. అంతా వినపడుతూనే వుంది.

శాస్త్రి : (నవ్వుతూ) ఏదో చిన్నతనం వాళ్ళ మొహం ఏదైనా అవాక్కులంటే క్షమిస్తారనుకొంటూ.

శర్మ : నాకుమటుకు తెలియదుటండీ. తాతా పురిటిమంచంలోనివాడే గదా.

శాస్త్రి : (నవ్వుతూ) మొత్తానికి సీరియస్ చార్జిలు ప్రేమయినాయి.

శర్మ : (నవ్వుతూనే) సమాధానం చెప్పకోటానికే వచ్చా.

శాస్త్రి : (ఏదో గుర్తుకువచ్చి భార్యకు సంజ్ఞ చేయును.)

శర్మ చూడండి. ఒక్క కోరిక గిరిజను తీసుకరమ్మనండీ ఆ కాఫీలని.

శాస్త్రి : తప్పకుండా (లోనికి) అమ్మా! గిరిజా! కాఫీలని నువ్వే తీసుకరావమ్మ. శర్మగారుకూడా వచ్చారు.

శర్మ : (నవ్వ కుంటాడు.)

ఇంది : (లోనికి పోవును.)

శాస్త్రి : ఆఁ. ఏమిటండీ కబుర్లు?

శర్మ : మీరుమటుకు నన్ను అపార్థం చేసుకోలేదనుకొంటూ?

శాస్త్రి : ఆ సంగతలా వుంచండి. మరేమున్నా చెప్పండి.

గిరిజ : (ప్రవేశం. అయిష్టంగా తల వంచుకొని ట్రేలో కాఫీ తెచ్చి బల్లమీద పెట్టి వెళ్ళిపోబోవును.)

శాస్త్రి : అమ్మా! తప్పు కాదూ! అలా కూచో. (కొడుకుతో) ఒరే సూర్యం యిలా రా నువ్వుకూడా.

సూర్యం : (తల వంచుకొని అడుగులో అడుగేసుకొంటూ వచ్చి కూర్చును.)

శాస్త్రి : ఏమిట్రా? ఆ వాలకం. ఇంటికి పెద్ద మనిషి వొస్తే?

శర్మ : (నవ్వుతూ) కోప్పడకండీ!

శాస్త్రి : (కాఫీ అందిస్తూ శర్మగారితో) పుచ్చుకోండి

శర్మ : (కప్పు నందుకొని) అమ్మా! గిరిజా! కొస్త తలెత్తవమ్మా!

గిరిజ : (ఆశ్చర్యంగా తలెత్తును.)

శర్మ : కోపం వచ్చిందా? ఏమమ్మా!

గిరిజ : (విట్టూరుస్తూ తలదించుకొనును.)

సూర్యం : (శర్మగారివంక చురచురా చూస్తూ వుండును.)

శాస్త్రి : (సూర్యంతో) గాంధిత కోయ్.

శర్మ : ఏమండీ ఇందిరమ్మగారూ మీరు లోపలే వుండిపోయారు.

ఇంది : (వచ్చి నిలబడును.)

శాస్త్రి : (నవ్వుకొంటూంటాడు.)

శర్మ : అయిన కూడా పుడి వంతా వింటూనే వున్నాను.

సూర్యం : (గతుక్కుమని తలెత్తి చూడును.)

శర్మ : అమ్మ గిరిజా! మరేం లేదమ్మ. నిన్ను చూచినప్పుడల్లా, ఐదో ఏట వ్యాలకంపోసిపోయిన నాకూతురు గుర్తుకొస్తుందమ్మ బతికి వుంటే అంతా నీలాగానే వుండేది. (అని కన్నీళ్ళని రుమాలుతో తుడుచుకొంటాడు.)

శాస్త్రి : హూఁ. తెలిసిందా? అందరికీ.

గిరిజ : (తలెత్తుతుంది కళ్ళనీళ్ళు జలజలా రాల్తాయి. చేతుల్లో మొహం దాచుకొంటుంది)

సూర్యం : (లేచి నమస్కరిస్తూ) బాబాయిగారూ! క్షమించండి ఏదో పేలేను.

శర్మ : పిచ్చివాడా. కూచో! (గిరిజతో) అమ్మ గిరిజా! ఏమిటది పిచ్చి.

శాస్త్రి : ఏమిటమ్మ పూరుకో.

గిరిజ : బాబాయిగారూ! ఏమన్నా పొరపాటు చేసికొన్నాను అపరాధం.

శర్మ : అది నీతప్పు కాదు. అహారానికి తానిచ్చినందుకు నాదేనేమో తప్పు.

శాస్త్రి : నో నో నెవర్ మైండ్.

ఇంది : బాగా చెప్పుంది సౌశీల్యం.

శాస్త్రి : ఏమర్రా మనస్సులు తేలికైనయ్యా? కాఫీకూడా తాగండి. తేలిక పడడమేకాక తేటపడుతుంది కూడా.

(సూర్యం, గిరిజా నిష్కారిన మొహాలతో కాఫీల నందుకొంటారు.)

శర్మ : సరేకాని ఓనాటి సూర్యం. మా రాఘవాటో?

సూర్యం : (కాఫీ తాగుతున్నవాడల్లా గతుక్కుమంటాడు.)

శాస్త్రి : అదేమిటండోయ్!

శర్మ : (సూర్యంతో) అరెరె! సారీ. కాఫీ పుచ్చుకో. భయపడకు. (శాస్త్రితో) మరేం లేదండీ మీ అబ్బాయి తిరుగు ప్రతిజ్ఞ పట్టాడు నామీద. దానిసంగతి కూడా...

(అందరూ నవ్వుకొంటారు. సూర్యం యిబ్బందిగా ముఖంపెడ్తాడు తెరపడును.) ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.